# ముగిసిన అధ్యాయం మార్క్సిజం!






వుప్పల నరసింహం

# MUGISINA ADHYAYAM MARXISM

Marxism Chapter Closed

by

**Uppala Narasimham**

**Author**
**&**
**Gnanam Publications**

Millennium Home, # 2-3-764/1/4, Tulasinagar Colony,
Hyderabad - 500 013. Phone : 99857 81799, 83096 56356
E-mail : uppalanarasimham@yahoo.co.in

**Publication No : 26**

© Author

First Print : May 2018

Cover Design : UPPALA

*Copies Available at*
GNANAM PUBLICATIONS
AND OTHER LEADING BOOK STORES

*Compose & Layout at :* **BALAJI GRAPHICS**
Gandhi Nagar, Hyderabad.

*Printed at :* **KARSHAK PRINTERS**
40 – APHB, Vidya Nagar, Hyderabad - 500 044.

Price : **Rs. 125/-**

❈

# విమర్శనాక్రమం...


మార్క్సిజం శాశ్వత సత్యం కాదు! (ముందుమాట) ............ 7
మార్క్సిజం అస్తమయం ............ 11
మార్క్సిజం ఓ విఫల ప్రయోగం ............ 13
మార్క్సిజం ఓ అజ్ఞానం ............ 17
మార్క్స్ కూడా మార్కెట్ సరుకే! ............ 22
మార్క్స్‌ని 'సొంత ఆస్తి'గా భావిస్తున్న అభిమానులు ............ 27
మార్క్స్ తర్కం తప్పు...తప్పున్నర! ............ 32
మార్క్సిజం ఓ ముతక వ్యవహారం ............ 36
మార్క్స్ డొల్లతనం మరోసారి వెల్లడి! ............ 40
ఐటి నేపథ్యంలో మార్క్స్ ............ 44
భారత్‌పై మార్క్స్ వక్రభాష్యం! ............ 47
సమసమాజం అసాధ్యం ............ 51
మార్క్స్ ఊహించని పెట్టుబడిదారులు ............ 55
పరపీడన పరాయణత్వం పాతమాట! ............ 59
మార్క్సిజం జైలులో బంధించే యత్నం! ............ 62
శ్రామికుల రక్తంతో మార్క్సిజం ............ 68
మార్క్సిజాన్ని బహిష్కరిస్తే మేలు! ............ 73
మార్క్స్‌కు ముందే రాబర్ట్ ఓవెన్స్ ప్రయోగం! ............ 77
పదికోట్లమందిని బలిగొన్న మార్క్సిజం ............ 81
సమ్మిళిత శ్రమ ద్వారానే సంపద సృష్టి! ............ 85
మార్క్సిజం మనగలుగుతుందా? ............ 89
రోబోలు రాజ్యమేలుతున్నా మార్క్సిజం గొప్పదంటే ఎలా? ............ 92
రాజ్యాధికారం కన్నా సాధికారత మిన్న! ............ 95
అక్టోబర్ విప్లవానికి 'వందేళ్లు నిండాయి'! ............ 100
వందేళ్ళ గుణపాఠం నేర్చుకుంటారా? ............ 105
మార్క్సిస్టులు వగచడం దేనికి సంకేతం? ............ 109
ఘర్షణ ఓడింది...వితరణ గెలిచింది ............ 112
అదిగో నవలోకం ............ 117
మార్క్ కాదు, కృత్రిమమేధ కావాలి! ............ 121
శ్రామికుల్ని మరచిన మార్క్సిస్టులు (కొసమెరుపు) ............ 125






# మార్క్సిజం ఓ అజ్ఞానం

సమాజాన్ని కారల్ మార్క్స్ రెండుగా వర్గీకరించారు. ఒకటి శ్రామిక వర్గం, రెండవది పెట్టుబడిదారి వర్గం. అలాగే గతమంతా వర్గాల మధ్య పోరాటం సాగిందని సిద్ధాంతీకరించారు.

మనుషుల సమూహాలే సమాజం. వీరిలో కనిపించేవి సహజ సిద్ధమైన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మత్సరం అనే అరిషడ్వర్గాలు. అటు శ్రామికుల్లో ఇటు పెట్టుబడిదారుల్లో ఇవి కనిపించినప్పుడు మానవులను రెండు వర్గాలుగా విభజించడంలో మాన్యత ఏ మేరకుంటుంది? ఆ విభజన ఎలా శాస్త్రీయ మవుతుంది? మానవ చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్ర అని తేల్చేయడం సబబేనా?

బానిస సమాజంలో బానిస-యజమాని, భూస్వామ్య (ఫ్యూడల్) వ్యవస్థలో కూలి-కులీనుడు, పెట్టుబడిదారి వ్యవస్థలో కార్మికుడు - పెట్టుబడి దారుడున్నాడు. ఇవే ఆ వర్గాలని మార్క్స్ విశ్లేషణ. ఈ రెండు వర్గాలు సమాంతరంగా కొనసాగుతున్నాయన్న ఆలోచన హేతుబద్ధమైనది కాదు. వీరందరి కుదురు ఒకటేనన్న వాస్తవాన్ని విస్మరించి, అందరిలో అవే అరిషడ్వర్గాలున్నాయన్న సత్యాన్ని తొక్కిపెట్టి సమాజాన్ని విడగొట్టి చూపడం గొప్పతనం అవదు.

భారతదేశం విషయానికొస్తే సమాజంలోని వ్యక్తుల్లో అరిషడ్వర్గాలతో పాటు భక్తిభావం దండిగా కనిపిస్తుంది. జీవితంలో, ఉత్పత్తి సంబంధాల్లో, చైతన్యంలో వీటి ప్రభావం బలంగా కనిపిస్తుంది. అలాగే ఉత్పత్తి సంబంధాలకు దూరంగా ఉంటూ స్వావలంబనతో జీవించే ఆదివాసీల్లో, గిరిజనుల్లోనూ భక్తిభావం దండిగా కనిపిస్తోంది. అరిషడ్వర్గాలు సరే సరి!

ఇలాంటి జీవితం గడిపేవారు అన్ని దేశాల్లో దర్శనమిస్తారు. ఆదిమ కమ్యూనిజం ఛాయల్లో వారంతా కాలం గడుపుతున్నారు. వారి సంఖ్య





# మార్క్సిజం ఓ మతక వ్యవహారం

**నూ**ట యాభై ఏళ్ళ క్రితపు మార్క్సిజాన్ని ఇప్పటికీ కొందరు ఆరాధించడం, ప్రచారం చేయడం, వర్తమాన సమాజానికది ప్రాసంగికమని బలంగా పేర్కొనడం చూస్తే జాలేస్తుంది. ఆ సిద్ధాంతం గూర్చి అమాయకంగా గొంతుచించుకుంటుంటే వింతగా తోస్తుంది.

గత శతాబ్దంన్నర కాలంలో మానవశాస్త్రం, సామాజికశాస్త్రం, సాంకేతిక రంగం ఎంతో ఎదిగింది. ఎన్నో కొత్త కోణాలను దర్శించి వాటిని, కొత్త ఆవిష్కరణలను ప్రజాపరం చేశారు. వాటి ఆధారంగా మానవ జీవితం ఓ కొత్త కక్ష్యలో తిరుగుతోంది.

మార్క్సిజాన్ని శాస్త్రంగా భావిస్తూ, అదొక సైన్స్‌గా పరిగణిస్తూ ఊహా లోకాల్లో విహరించే ఆ ఇజం అభిమానులు-వీరాభిమానులు మాత్రం మార్క్స్ గీసిన గీతకు తిరుగులేదు - మార్క్స్ 'వాక్యం' దేవుని వాక్యం కన్నా మిన్న అని తలచి 'దాస్ కాపిటల్' ను తలకెత్తుకుని వీరశైవుల్లా ఊరేగడం చూస్తే... మార్క్సిజానికి ఓ మతానికున్న లక్షణాలన్నీ ఉన్నాయనిపిస్తోంది. దాని ప్రవక్త కారల్ మార్క్స్, పవిత్ర గ్రంథం దాస్ కాపిటల్, మత ప్రచారకులు లెనిన్, స్టాలిన్, మావో తదితరులు... ఆ మతాన్ని అనుసరించే వారు అంతటా కనిపిస్తారు. అందులో మూఢత్వం దండిగా నిండి ఉన్నదన్న సర్వేపల్లి రాధాకృష్ణగారి మాటలు వాస్తవమేననిపిస్తుంది. తమది శాస్త్రీయమైన సిద్ధాంతం, డాగ్మా (మూఢనమ్మకం-విశ్వాసం) కాదని తరతరాలుగా చెబుతున్నా ఆచరణలో మాత్రం వారిది సంపూర్ణ మూఢవిశ్వాసం తప్ప సత్యం కాదు. సైన్స్ అసలే కాదు. అయినా దబాయించి శతాబ్దానికి పైగా కాలం నెట్టుకొచ్చారు. ఇంకానా... ఇకపై మీ దబాయింపు పప్పులుడకవని సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణల ఆధారంగా వెల్లువెత్తిన సైన్స్, హేతుబద్ధ ఆలోచన, తార్కిక సంవాదం, ప్రజాస్వామిక భావజాలం, సాధికారత ఆయుధం చెప్పకనే చెబుతోంది.



# భారత్‌పై మార్క్స్ వక్రభాష్యం!

సమాజంలోని ఆర్థిక అంతరాలకు 'శ్రమదోపిడీ'యే కారణమని కారల్ మార్క్స్ సిద్ధాంతీకరించారు. వాస్తవానికి జ్ఞానస్థాయి, నైపుణ్యాలు, చైతన్యంలోని తేడాలే ఆర్థిక అంతరాలకు ప్రధాన కారణమని స్పష్టంగా తెలుస్తున్నా ఆయన పట్టించుకోలేదు.

ఒక కుటుంబంలో నలుగురయిదుగురు. ఉంటే... వారిలో ఒకే స్థాయి జ్ఞానం, చైతన్యం, చొరవ కనిపించదు. అందుకే వారి ఆర్థికస్థితి ఒకే తీరున ఉండదు. ఈ వ్యత్యాసానికి 'వర్గం' కారణమవుతుందా?... కుటుంబాలే సమాజమని భావిస్తే మార్క్స్ విశ్లేషణ, ప్రతిపాదించిన సూత్రాలు సమంజస మైనవేనా?... కాదు... కానే కాదు. కారల్ మార్క్స్ మాత్రం దీన్ని పట్టించుకోకుండా 'శ్రమ దోపిడీ'యే ఆర్థిక అంతరాలకు ప్రధాన కారణమని, ఆ అంతరాలను రూపుమాపేందుకు తిరుగుబాటు జండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దానివల్ల నైపుణ్యాలు పెరుగుతాయా?... జ్ఞానం వృద్ధి చెందుతుందా?... లేదు! ఆ జ్ఞానం కూడా పోతపోసినట్టు ఎప్పుడూ ఒకేలా కొనసాగదు. తరం మారినప్పుడల్లా కొత్తగా రూపాంతరం చెందుతోంది. ఈ మౌలిక అంశాన్ని విస్మరించి మార్క్స్ తన ఊహాత్మక సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ప్రపంచాన్ని అల్లకల్లోలానికి గురి చేశారు. విద్వేషాలకు ఊపిరిలూదారు. 'వర్గకసి' పేర రెచ్చగొట్టారు. మర్యాదలన్నీ మంటగలిపారు.

భారతదేశంలో అభిమానులు ఆయనను ఆకాశానికెత్తారు. పాశ్చాత్య దేశాల ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల నేపథ్యంలో మార్క్స్ ఆలోచనలు చేస్తే, అవి ప్రపంచమంతటికి యథాతథంగా అన్వయమవుతాయని ఆవేశపడి వీరంగం సృష్టించడం ఎంతటి అవివేకం? వేల సంవత్సరాల వికసిత సమాజంలో, జ్ఞాన సంపన్నమైన దేశంలో మార్క్స్ ఆలోచనల్ని అంతే సాంద్రతతో, మక్కీకి మక్కీగా ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నించడం విజ్ఞత అనిపించు కుంటుందా? అన్న ఆలోచన చేయలేదు. గుడ్డిగా అనుసరించడానికి ఉద్యుక్తులు



# పరపీడన పరాయణత్వం పాతమాట!

**మా**ర్క్సిస్టు పరిభాషలో పేర్కొనే పరపీడన పరాయణత్వం మాటకు ఇకపై మాన్యత లేదు. సైబర్ విజ్ఞానం ఆధారంగా సమాజాలు సాధికారత సాధించే వైపు పయనిస్తున్నాయి. ఇదే ఈ కాలపు గొప్ప విప్లవం. గత రెండు శతాబ్దాల్లో చోటుచేసుకున్న రక్తపాత విప్లవాలకు కాలం చెల్లింది. ముఖ్యంగా కారల్ మార్క్స్ చూపిన మార్గంలో విప్లవాలకు నూకలు చెల్లాయి. నూతన ఆవిష్కరణలతో జ్ఞాన బలంతో, పదునైన మేధతో, కృత్రిమ మేధ ఆసరాతో సమాజాలు సరికొత్త దిశగా అడుగులు వేస్తున్నాయి. నాల్గవ పారిశ్రామిక విప్లవం మానవ జాతిని సరికొత్త ఎత్తులో నిలుపుతోంది. గతంలో ఎవరూ ఊహించని ఆర్థిక నమూనా ఆవిష్కారమవుతోంది.

ఆర్థిక అంతరాల నెపంతో కోట్లాది మంది ప్రజల ప్రాణాలు తీసే ముతక ఆలోచన, భావజాలం ముగిసిపోయింది. నిర్దయగా కోట్లాది మంది ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపేసే వైనం ఇంకానా ఇకపై సాగదు... అని సైబర్ ప్రపంచం చాటిచెబుతోంది.

నిప్పుని కనుగొనడంతో ప్రారంభమైన మానవుని అంతర్గత శక్తి, చక్రం ఆవిష్కరించాక ఆగకుండా ముందుకే అడుగేస్తూ ప్రస్తుతం అల్గరిథమ్స్ ఆధారంగా కృత్రిమ మేధతో జీవన సౌందర్యం మరింత వన్నెకెక్కుతోంది. ఆ పరిమళం మనచుట్టూ విస్తరిస్తోంది. నాల్గవ పారిశ్రామిక విప్లవం మనుషులను పూర్తిగా మార్చేస్తోందని ప్రపంచవ్యాప్త నిపుణులు తరచూ చెబుతున్నారు.

18వ శతాబ్దం (1784) లో వచ్చిన తొలి పారిశ్రామిక విప్లవం ఆవిరి యంత్రాన్ని తీసుకొస్తే, 19వ శతాబ్దం (1870) లో వచ్చిన రెండవ పారిశ్రామిక విప్లవం విద్యుత్‌ను పరిచయం చేసింది. 20వ శతాబ్దం (1969) లో వచ్చిన మూడవ పారిశ్రామిక విప్లవం ఎలక్ట్రానిక్స్‌ను మోసుకొచ్చింది. ఇక 21వ శతాబ్దం ప్రారంభంలో పై మూడు పారిశ్రామిక విప్లవాలకు పరాకాష్టగా, వాటి



# మార్క్సిజం జైలులో బంధించే యత్నం!

**మ**నం 21వ శతాబ్దంలో జీవిస్తున్నాం. ఇంటర్నెట్ జీవనాడిగా మారిన కాలంలో బతుకుతున్నాం. ఈ బతుకులో ఎదురయ్యే సమస్యలకు, కష్టాలకు పరిష్కారం ఈ కాలపుదే అయివుండాలి. ఈ విషయాన్ని ఎంతో కొంత జ్ఞానమున్న ప్రతి వ్యక్తీ అంగీకరిస్తారు. ఈ మౌలిక అంశాన్ని విస్మరించి అభ్యుదయవాదులమని, విప్లవవాదులమని, మార్క్సిస్టులమని చెప్పుకునే వారు తమ తమ "మేధోసంపత్తి"ని, అవగాహన అతిశయోక్తుల్ని అదేపనిగా విత్తుతున్నారు.

ఆ మాటలు, భావాలు, పదాలు అన్నీ నాల్గవ పారిశ్రామిక విప్లవం ఊపందుకుంటున్న తరుణంలో వాటి డొల్లతనాన్ని తెలియజేస్తున్నది తప్ప శాస్త్రీయ ధోరణిని కాదు.

ఒక భావజాలం, సిద్ధాంతాన్ని విశ్వసిస్తే, నమ్మితే అదే అంతిమం... అదే సర్వస్వం అని శతాబ్దాల తరబడి నోరుపారేసుకుంటే అది మానవ అభివృద్ధికి దోహదపడే అంశం అవదు. అది మానవ మనుగడ ప్రాథమిక సూత్రాలకే విరుద్ధం. ఈ ప్రాథమిక సూత్రాన్ని పట్టించుకోకుండా, లేదా పక్కనపెట్టి ఆలోచిస్తే గంతలు కట్టుకుని చూసినట్టుగానే ఉంటుంది. ఆ రకమైన వైఖరి కారణంగానే మార్క్సిజం మూలన పడింది.

తొలి పారిశ్రామిక విప్లవం విజృంభణ అనంతరం మార్క్సిజం తెరపైకి వచ్చింది. లోతుగా ఆలోచన చేసేవారు సైతం 'మార్క్సుకన్నా ముందు, మార్క్సు అనంతరం అంతా శూన్యం' అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విడ్డూరం.

ఆవిష్కరణ... ఈ ఒక్క పదం - దాని వెనుక గల సారం ప్రపంచాన్ని మారుస్తుంది. ఆవిరి యంత్రం ఆవిష్కరణ అనంతరం అదే జరిగింది. ఈ ఆవిష్కరణ సమాజ గతిని సంపూర్ణంగా మార్చేసింది. మానవుడి శ్రమ శక్తికి యంత్రశక్తి జతకూడటంతో ఉత్పత్తి ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. ఉత్పత్తి



# మార్క్సుకు ముందే రాబర్ట్ ఓవెన్స్ ప్రయోగం!

దేశంలో సోషలిజం నెలకొల్పుతామంటూ మావోయిస్టులు ఒడిశా, చత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో పదే పదే విధ్వంసకాండకు దిగుతున్నారు. ఫలితంగా ఎంతోమంది జవాన్లు, సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భారీగా నష్టం జరుగుతోంది. ఈ నరమేధంతో సోషలిజం రాదన్నది కఠోర వాస్తవం. వాస్తవ దూరమైన సోషలిజం భావన మార్క్స్ కన్నా ముందే విఫలమైందని చరిత్ర ఘోషిస్తోంది. సమాజంలోని సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేయాలన్న ఆలోచనను 'సోషలిజం' అన్నారు. ఈ మాటను కారల్ మార్క్స్ కన్నా చాలా ముందుగా - పారిశ్రామికవేత్త, పెట్టుబడిదారుడు, ప్రగతిశీల భావాలున్న రాబర్ట్ ఓవెన్స్ ప్రవచించాడు. ప్రచారంలో పెట్టాడు. బ్రిటన్‌కు చెందిన ఈయన ఎంతో ముందు చూపుతో సమాజాన్ని సంస్కరించడానికి పూనుకున్నాడు. కొత్త అధ్యాయానికి ఆద్యుడిగా నిలిచి, సోషలిజం చరిత్రకు బీజం వేశాడు. 'కమ్యూన్'కు కొత్త అర్థం చెప్పి, కమ్యూన్ల ద్వారా సమాజంలో సోషలిజం నెలకొంటుందని భావించి ఆచరణలో పెట్టాడు. ఇదంతా కారల్‌మార్క్స్ కన్నా చాలాముందే జరిగిందంటే నేటితరం వారు ఆశ్చర్యపోవచ్చు. కానీ ఇది సంపూర్ణ సత్యం. ఆ రోజుల్లో యూరప్ అంతటా 'హెగెల్' ఆలోచనా ధోరణి తీవ్ర ప్రభావాన్ని చూపింది. దాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలనుకుని ప్రయత్నం చేసినవాడు రాబర్ట్ ఓవెన్స్. ఆదర్శ సమాజవాదులను 'ఉటోపియన్లు' అనేవారు. అలాంటి ఆదర్శ వాదంతో ఉటోపియన్‌గా ఎదిగిన వాడాయన.

తొలి పారిశ్రామిక విప్లవం యూరప్‌ను అతలాకుతలం చేసింది. కొత్త సమస్యలు అనేకం తలెత్తాయి. ప్రజల జీవితాల్లో కల్లోలం తలెత్తింది. దానికి కారణం ఆర్థిక అసమానతలు పెరగడం. ఈ ఒక్క పరిణామమే యూరప్‌ను కుదిపేసింది. దీన్ని సరిదిద్దడానికి ఎందరో ఆదర్శవాదం వైపు మళ్లారు. రాబర్ట్ ఓవెన్స్ సఖ్యత-సమానత్వం-సామరస్యం-స్వేచ్ఛ ఆధారంగా 'న్యూ హార్మోనీ'





# మార్క్సిజం మనగలుగుతుందా?

ఇప్పుడు ఏ దేశంలోనైనా డిజిటల్ వర్క్‌ఫోర్స్, కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే యంత్రాల రాకతో శ్రమ శక్తి నిర్వచనం పూర్తిగా మారిపోయింది. పని విధానం మారిపోయింది. దీన్ని కమ్యూనిస్టులు, నక్సలైట్లు-మావోయిస్టులు పట్టించుకున్న పాపాన పోవడంలేదు.

కూడు, గూడు, గుడ్డ ప్రజలకు అందేలా 'కమ్యూనిస్టులు' కష్టపడి పనిచేస్తారని చాలామంది భావిస్తారు. తామే నిజమైన కమ్యూనిస్టులమని ముందుకొచ్చిన నక్సలైట్లు, మావోయిస్టులు సైతం పేద ప్రజలకు ప్రాథమిక అవసరాలు దక్కాలని అంటున్నవారే.

పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అందడానికి చేయాల్సిన కార్యక్రమాలకు బదులు వారు తమ పలుకుబడి, ప్రాబల్యం పెంచుకోవడానికి అవసరమయ్యే కార్యక్రమాలను ఎక్కువగా చేపట్టారు... ఆ ఒరవడి ఇంకా అలాగే కొనసాగుతూ ఉండటం విషాదం. ప్రజలు సంఘటితమై తిరగబడటం వల్ల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని, ప్రాథమిక అవసరాలు సైతం తీరుతాయని చెప్పడం ఎంత లోపభూయిష్టమైనదో ఇప్పటికీ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని విశ్వసించేవారు తెలుసుకోక పోవడం విచారకరం.

ఏ కాలంలోనైనా పౌరులు తమ శక్తిసామర్థ్యాలను పెంపొందించుకుని, తమ ఆదాయాన్ని పెంచుకోవడంతో వారి ప్రాథమిక అవసరాలు తీరుతాయి. అలాగాక అన్నీ ప్రభుత్వమే సమకూర్చాలన్న భావన ఒక "హక్కు"గా ప్రచారంలో పెట్టడం విడ్డూరం. ఎందుకంటే దేశంలో సోషలిస్టు వ్యవస్థ లేదు. పనిచేసినా, చేయకపోయినా అన్నీ ప్రభుత్వమే ప్రజలకు సమృద్ధిగా సమకూర్చే వ్యవస్థలో మనం లేం. మరప్పుడు కమ్యూనిస్టులు, నక్సలైట్లు - మావోయిస్టులు ఏ రకమైన చైతన్య, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు చేపట్టాలి? ప్రజల నైపుణ్యం పెరిగేలా, వారి జ్ఞానస్థాయి పెరిగేలా, వారి ఆదాయమార్గాలు పెరిగేలా చైతన్యపరచాలి. కాని పాలకులపై తిరగబడటమే అన్ని సమస్యలకు





# అక్టోబర్ విప్లవానికి 'వందేళ్లు నిండాయి'!

రష్యా అక్టోబర్ విప్లవానికి వందేళ్లు. జార్ చక్రవర్తి నికోలస్-2 పాలనకు వ్యతిరేకంగా అక్కడ విప్లవం చోటుచేసుకుంది. ఇది రెండు దశల్లో జరిగింది. తొలి దశలో విప్లవం చాలా శాంతియుతంగా ముగిసింది. ఇది చాలామందికి ఆశ్చర్యం కలిగించినా వాస్తవం అదే.

రష్యా చక్రవర్తి నికోలస్-2 నాయకత్వంలోని సైన్యం 1914లో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది. ఆ యుద్ధంలో దాదాపు కోటిమంది సైనికులను కోల్పోయింది. దాంతో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. ఆహార కొరత ఏర్పడింది. ప్రజల హాహాకారాలు మిన్నంటాయి. రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. ఈ అశాంతిని కొంతమేర తగ్గించేందుకు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 1915 సంవత్సరంలో ఆ ప్రభుత్వ ప్రధాని పీటర్ స్టాలిఫిన్ హత్యకు గురయ్యాడు. ప్రజల ఆందోళనలు, హాహాకారాలు తగ్గకపోగా మరింత పెరిగాయి. పోలీసులు, సైనికులు ఉద్యమ కారులపై విరుచుకుపడినా ప్రయోజనం కనిపించలేదు. ప్రజాందోళన ఉధృతరూపం దాల్చడంతో కొంతమంది ప్రముఖుల సలహామేరకు 1917 మార్చి మాసంలో చక్రవర్తి నికోలస్-2 అధికారం నుంచి తప్పుకున్నాడు. 300 సంవత్సరాలుగా కొనసాగిన ఆ రాజ వంశీయుల పాలన అంతటితో అంతమైంది. తొలిదశ విప్లవం ఇలా ఎలాంటి రక్తపాతం లేకుండా ముగిసింది. ఇది గొప్ప విజయం. దాంతో రాచరికం శకం ముగిసి ప్రొవిజనల్ ప్రభుత్వం ఏర్పడింది. శాంతియుతంగా అధికార మార్పిడి జరిగాక కొత్త ప్రభుత్వంలోని వివిధ వర్గాల 'అధికార దాహం' అంతర్యుద్ధానికి దారితీసింది. ఇదే విషాదం.

ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన జరగాలని మెన్షివిక్కులు, సింగిల్ పార్టీ నియంతృత్వం ఉండాలని బోల్షివిక్కుల ఘర్షణ కారణంగా జరిగిన అంతర్యుద్ధంలో అంతిమంగా బోల్షివిక్కులు విజయం సాధించారు. 'రెడ్ గార్డ్స్' ఆధ్వర్యంలో లెనిన్ నాయకత్వంలో ఈ విప్లవం 1917 అక్టోబర్‌లో



# మార్క్సిస్టులు వగచడం దేనికి సంకేతం?

రష్యా విప్లవం వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గత అక్టోబర్-నవంబర్ (2017) మాసాల్లో ఎంతో సాహిత్యం, సమాచారం వెలుగుచూసింది. అందులో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు అమెరికా పత్రికా రచయిత అల్బర్ట్ రీస్ విలియమ్స్ గతంలో రాసిన "రష్యాలో విప్లవం" పుస్తకాన్ని పునర్ముద్రించారు. పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు ఈ పునర్ముద్రణకు 19 పేజీల పీఠిక రాశారు. అందులో... "పార్టీని ఆయుధంగా చేసుకుని స్వప్రయోజనాలకు వాడుకునే నయవంచక గుంటనక్కలూ ఉండవచ్చు. అంతమాత్రం చేత మానవాళికి విముక్తి ప్రదాతగా నిలవాలనే సంకల్పంతో ప్రారంభమైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీని, కమ్యూనిస్టు కార్యకర్తలను నిందించి, నిరుత్సాహపడి ప్రయోజనం లేదు. జరిగిన పొరపాట్లకు కారణాలను అన్వేషించి ఆ పొరపాట్లు చేయకుండా ముందుకు పోవడమే అక్టోబర్ విప్లవానికి నిజమైన నీరాజనం" (పేజీ 19) అన్నారు. ఇలాంటి అభిప్రాయాల్ని, ఆలోచనల్ని, అవగాహనను, ఆత్మశోధనను ప్రపంచవ్యాప్తంగా అనేకమంది వ్యక్తంచేసి ఉంటారు. అందులో కోటేశ్వరరావు ఒకరు.

మానవాళికి విముక్తి ప్రదాతగా మార్క్సిజం-లెనినిజాన్ని 21వ శతాబ్దంలో పేర్కొనడం పూర్తిగా అన్యాయం, అసంబద్ధం, అజ్ఞానం. 'విముక్తి' అనే పద ప్రయోగం పూర్తిగా అనాలోచితం. నిరంతర ప్రవాహం మాదిరి కొనసాగే మానవ జీవితానికి, మానవాళికి ఆ పదం అన్వయమవదు. కాని చాలామంది మార్క్స్ అభిమానులు అలవోకగా, నిరభ్యంతరంగా ఆ పదాన్ని ఉపయోగిస్తారు. మానవాళి ఒకచోట నిలువవున్న తటాకం లాంటిది కాదు. అది నిరంతరం చైతన్యంతో కదిలే ఝరి. మరి దాన్ని విముక్తి చేసే ప్రదాతగా మార్క్సిజం-లెనినిజాన్ని పేర్కొనడం అజ్ఞానమవుతుంది కదా? అది అబద్ధమవుతుంది తప్ప సత్యం కాదు. ఈ ప్రాథమిక వివేకం - వివేచన కోల్పోవడం కారణంగా విప్లవం పేర అనేకానేక అఘాయిత్యాలు జరిగాయి. అజ్ఞానమే జ్ఞానమనుకుని ఉన్మత్త





# మార్క్స్ కాదు
# కృత్రిమమేధ కావాలి!

**మూ**డు రోజుల ప్రపంచ ఐటి సదస్సు హైద్రాబాద్‌లో ముగిసింది. సాంకేతిక పరిజ్ఞాన విశ్వరూపం ఆనవాలు స్పష్టంగా సదస్సులో కనిపించింది. రాబోయే రోజులు ఎలా ఉంటాయో ఊహగానం చేయడం కాదు దృశ్యమానంగా కనిపించడం అద్భుతం, అమోఘం. సామాన్యుడు సాధికారతవైపు నడిచేందుకు ఈ సాంకేతిక పరిజ్ఞానం ఊతం ఇస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రధాన లక్ష్యం సామాన్య ప్రజల ప్రయోజనమే కావడం గొప్ప విప్లవాత్మక పరిణామం.

పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, కార్యాలయాలు, గృహాలు, వ్యాపారాలు, వాణిజ్యాలు... ఇలా అంతటా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం పరిఢవిల్లుతోంది. ఇప్పుడు ప్రపంచాన్ని ఏకం చేస్తున్న సాంకేతిక పరిజ్ఞానమిది కావడం అపూర్వం గాక ఏమవుతుంది? ఈ డిజిటల్ విప్లవం సమాజంలో చాలా కాలం కొనసాగనున్నదని హనీవెల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డేవిడ్ కోటె లాంటి ప్రముఖులు పేర్కొన్నారు.

కొత్తతరం ఇంటర్నెట్ లాంటి బ్లాక్ చైన్‌పై మరింత లోతుగా సదస్సులో చర్చ చేశారు. ఈ నూతన పరిజ్ఞానం పరిపాలనా రంగాన్ని కొత్త స్థాయి (లెవల్‌కి తీసుకెళ్ళనుందని, మానవ జీవితాన్ని మలుపు తిప్పనున్నదని, అవినీతిని గణనీయంగా అరికట్టి, విశ్వసనీయతను పెంచేందుకు ఉపయోగపడుతుందని, ఎన్నికల ఖర్చును సైతం బాగా తగ్గించగలదని అంటున్నారు.

భవిష్యత్‌లో కృత్రిమమేధ (ఎఐ) తిరుగులేని శక్తిగా, గొప్ప వనరుగా ఉపయోగపడనున్నది. దాని పరాకాష్ఠగా హ్యూమనాయిడ్ రోబో 'సోఫియా' సదస్సులో ప్రసంగించడాన్ని చెప్పుకోవాలి.

సౌదీ అరేబియా పౌరసత్వంగల రోబో సోఫియా రెండవసారి భారతదేశాని కొచ్చింది. గత డిసెంబర్ ఆఖరులో ముంబాయికొచ్చినప్పుడు, ఇప్పుడు





# శ్రామికుల్ని మరచిన మార్క్సిస్టులు

**కేం**ద్రంలో భాజపా ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యమని సిపీఎం మరోసారి ప్రకటించింది. ఆ పార్టీ 22వ జాతీయ మహాసభలు ఐదురోజులపాటు ఇటీవల హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించిన ఆ పార్టీ తెలంగాణ రాజధానిలో మహాసభల క్రతువును హంగూ ఆర్భాటాలతో పూర్తిచేసుకుంది. అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలకు భారత్‌ను మోదీ ప్రభుత్వం తాకట్టుపెడుతోందని మహాసభల్లో ఆరోపించారు. దేశ సమైక్యతను కాపాడేందుకు ప్రత్యామ్నాయ విధానాలే మార్గమని, వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల బలోపేతం ద్వారానే అది సాధ్యమని చెబుతూ తామే అసలు సిసలు ప్రత్యామ్నాయమని సిపీఎం ప్రకటించింది. వేలాదిమంది కార్యకర్తలు, నాయకులు, ప్రతినిధులు, ఆహ్వానితులు హాజరైన ఈ మహాసభలు 'ఖరీదైన వ్యవహారాన్ని' తలపింపజేశాయి. సుత్తి, కొడవలి, నక్షత్రం పతాకంగా గల పార్టీ వాటికి ప్రాతినిధ్యం వహించే వర్గాల గూర్చిన చర్చ చేయకుండా, 'మతతత్వ' భాజపా అంటూ విరుచుకుపడటం వల్ల శ్రామికవర్గం కడుపు నిండుతుందా?

ప్రజల చుట్టూ తిరగాల్సిన శ్రామికవర్గ పార్టీలు ఇలా ఇతర పార్టీల చుట్టూ తిరగడం, వాటిని ఢీకొనేందుకు సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమవడం ఆధునిక పరిస్థితుల్లో అంతగా నప్పని వ్యవహారం. మన దేశపు కమ్యూనిస్టు పార్టీల్లో భారతీయీకరణ కనిపించదు. ఈ ప్రధాన లోపాన్ని గతంలో ఎందరో కమ్యూనిస్టు నేతలు (రావి నారాయణరెడ్డి వగైరా) ఎత్తిచూపినా అధినాయకత్వం పెద్దగా పట్టించుకోలేదు. ఆ అంశాన్ని 'కోల్డ్‌స్టోరేజి'లోకి శాశ్వతంగా పంపించేశారు. జాతీయ మహాసభల్లోనూ మార్క్స్, లెనిన్, స్టాలిన్ తదితర నాయకుల ప్రతిమలు తాజ్‌మహల్ అంత అందంగా తీర్చిదిద్దారు. కాని ఈ దేశపు మహా నాయకుల మూర్తిమత్వం కనిపించలేదు. ఇది దేనికి చిహ్నం? 125 కోట్ల దేశ జనాభాను ప్రభావితం చేసేందుకు సిద్ధమైనప్పుడు ఈ నేల పరిమళం



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mugisina+Adhyayam+Marxism**

* * *